**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శుక్రవారం 9 మే 2025 పేజీలు : 6 వెల : 2.00




## టెర్రరిస్టు క్యాంపులే టార్గెట్‌గా దాడులు చేశాం

### పాకిస్తాన్‌కు భారత భద్రతా సలహాదారు వార్నింగ్




**మన వార్త** పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' ఎటాక్ తర్వాత ఆ దేశానికి భారత జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఈ ఉద్రిక్తతలను మరింత పెంచే ఉద్దేశం తమకు లేదని.. పాకిస్తాన్ కనుక భారత్‌పై దాడులు చేయాలని నిర్ణయించుకుంటే మరింత తీవ్రస్థాయిలో ప్రతీకారం తీర్చుకునేందుకు రెడీగా ఉన్నామని హెచ్చరించారు. ఇండియా దాడుల తర్వాత పాక్ నేతలు ప్రతిదాడులు చేస్తామని బెదిరింపుకు పాల్పడిన నేపథ్యంలో బుధవారం ఆయన ఈ ప్రకటన చేశారు. పాకిస్తాన్, ఆ దేశ సైన్యం లక్ష్యంగా ఎటాక్ చేసే ఆలోచన తమకులేదని కేవలం టెర్రరిస్టు క్యాంపులే టార్గెట్‌గా దాడులు చేశామన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ప్రణాళికాబద్ధంగా నిర్వహించినట్లు చెప్పారు. దాడులు కచ్చితమైనవి, నియంత్రితమైనవని పేర్కొన్నారు. అమెరికా, బ్రిటన్, సౌదీ అరేబియా, యూఏఈ, రష్యా తదితర ప్రపంచ దేశాల ప్రతినిధులతో మాట్లాడి దాడుల విషయం వివరించారు. ఈ దాడులు ఉగ్రవాదంపై లక్ష్యంగా సాగాయని.. పౌరులు, సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదని వెల్లడించారు.

## ఎస్.హెచ్.జి బ్యాంకు లింకేజీలో జిల్లాకు ప్రథమ స్థానం...



**-డి.ఆర్.డి.ఏ టీంను అభినందించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...**

**మన వార్త** :2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఎస్.హెచ్.జి బ్యాంకు లింకేజీలో ఓవరాల్ పెర్ఫార్మన్స్ లో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. దీనికి గాను జరిగిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి జిల్లా డి.ఆర్.డి.ఏ టీం ను అభినందించారు. గత సంవత్సరం 771 కోట్ల లక్ష్యానికి గాను 787 కోట్ల రుణాలు ఎస్.హెచ్.జి గ్రూపులకు ఇప్పించి కరీంనగర్ జిల్లా 102% ప్రగతి సాధించింది. 2025-26 లో కూడా ఇదే విధంగా లక్ష్యాలను సాధించాలని సూచించారు.

## మానవత్వం చాటుకున్న డీసీపీ



మానవత్వం చాటుకున్న డీసీపీ భాస్కర్ .జన్నారం పోలీస్టేషన్‌లో బైక్ దొంగల అరెస్ట్‌పై విలేకరుల సమావేశానికి బుదవారం వస్తుండగా, జన్నారం సమీపంలోని జింకల పార్కు వద్ద ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు అదుపు తప్పి పడిపోయారు. వారిని ఎవరూ ఆస్పత్రికి తరలించడం లేదు. గమనించిన డీసీపీ భాస్కర్ తన వాహనం ఆపి వారి వ ద్దకు వెళ్లి పరిశీలించారు. దారి వెంట వచ్చే ఆ టోను ఆపి తన సిబ్బందితో క్షతగాత్రులు మంచిర్యాలకు చెందిన మాచర్ల వెంకటేశ్, మాచర్ల బాబురావును ఆటోలో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు. జన్నారం పోలీస్టేషన్‌కు చెందిన ఒక కానిస్టేబుల్‌ను వారి వెంట పంపించారు.

## భారత్ తీసుకునే నిర్ణయాలతో

## ఉక్కిరిబిక్కిరవుతున్న పాక్..




**మన వార్త** పహాల్గాం దాడి తర్వాత భారత్ తీసుకునే నిర్ణయాలతో ఉక్కిరిబిక్కిరవుతున్న పాక్. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో చోటు చేసుకున్న మరో ఘటన దాయాది దేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. చీనాబ్ నదిపై భారత్ నిర్మించిన సలాల్, బాగ్లిహార్ డ్యాముల గేట్లను మూసివేయడంతో పాకిస్తాన్‌లోని ఆ నది ఎండిపోయింది. భారత్ బాగ్లీహార్ డ్యామ్ గేట్లు ఎత్తేయడంతో ఒక్కసారిగా వరద నీరు పాకిస్తాన్‌కి వెళ్తోంది. దీంతో మరోసారి, పాకిస్తాన్‌లో భయం మొదలైంది. జమ్మూ కాశ్మీర్ లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నీటి మట్టాలు పెరగడంతో గేట్లు ఎత్తేసినట్లు తెలుస్తోంది. ఉద్దేశపూర్వకంగా భారత్ ఈ చర్య చేపట్టలేదని తెలుస్తోంది. గేట్లు ఎత్తేయడంతో ఒక్కసారిగా వరద నీరు పాకిస్తాన్ వైపు వెళ్తోంది. ముఖ్యంగా, నదీ ఒడ్డున ఉన్న ముజఫరాబాద్, సియాల్ కోట్ సహా పలు ప్రాంతాలను వరద ముంచెత్తే అవకాశం ఏర్పడింది.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం




**మన వార్త** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. తెల్లవారుజామున ఆగి ఉన్న లారీని ఆర్టీసీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటన జిల్లాలోని వంకాయ గూడెం శివారులో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. వంకాయ గూడెం గ్రామ శివారులో ఓ డ్రైవర్ లారీని నిలిపి టైర్లలో గాలిని పరిశీలిస్తున్నాడు. ఈ క్రమంలోనే కరీంనగర్ నుంచి హుజురాబాద్ వైపు వెళ్తున్న సిరిసిల్ల డిపోకు చెందిన టీజీఎస్ ఆర్టీసీ బస్సు వెనుక నుంచి లారీని వేగంగా ఢీకొట్టింది. దీంతో బస్సు ముందు భాగం పాక్షికంగా ధ్వంసం కాగా, బస్సులోని ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేపట్టారు.

## తెలంగాణలో పేలిన ల్యాండ్మైన్

## ముగ్గురు పోలీసులు మృతి




ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని దట్టమైన అడవుల్లో మావోయిస్టులు సంచారిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు ఆ ప్రాంతంలో ఇవాళ తెల్లవారుజాము నుంచే కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలోనే వారికి మావోయిస్టులు ఎదరుపడగా.. ఇరువర్గాల మధ్య తీవ్ర స్థాయిలో ఎదరుకాల్పులు జరిగాయి. పక్కా ప్లాన్ ప్రకారం పోలీసులను ట్రాప్ చేసిన మావోయిస్టులు వారు ల్యాండ్మైన్ ఉన్న స్పాట్కు రాగానే ఒక్కసారిగా పేల్చేశారు. ఈ భారీ పేలుడులో కూబింగ్కు వచ్చిన ముగ్గురు పోలీసులు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA




## హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయాలి



**మల్యాల. మే 08 (మన వార్త ప్రతినిధి)**
కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గత 15 సంవత్సరాలుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్ర సంబంధిత పోస్టర్లను బిజెపి మల్యాల మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక మార్కండేయ గుడి ఆవరణలో ఆవిష్కరించారు. ఈ యాత్రలో హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. బొట్ల ప్రసాద్. యాగంటి లక్ష్మీనారాయణ. కిల్లేటి రమేష్. నులుగొండ సురేష్. పిల్లి రాజశేఖర్. సామ మైపాల్. కోను శ్రీనివాస్. మల్లేశం యాదవ్. గంగాధర్. నీలం రవి. సంతోష్. గుండేటి గంగారం. హరీష్. హర్షవర్ధన్. ఆనందం. శ్రీధర్ గౌడ్. అడ్వకేట్ నరసయ్య. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన యువకులు



**కొడిమ్యాల: మే 8 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**
కొడిమ్యాల మండల కేంద్రం లోని నిరుపేద కుటుంబం అయిన కళ్ళేపెల్లి చంద్రయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి ఆర్థిక పరిస్థితిని చూసి స్థానిక యువకులు అందరూ కలిసి ఇరవై వేల రూపాయలను ఇరవై వెయ్యిల రూపాయలను చంద్రయ్య చిన్న కూతురి పేరు మీద పోస్టు ఆఫీస్ లో ఫిక్స్ డిపాసిట్ చేసి అకౌంట్ పాస్ బుక్ ని అందించడం జరిగింది..ఇట్టి కార్యక్రమం లో చొప్పదండి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తూరి మహేష్. చిరంజీవి , లింగాల అజయ్ ,శంకర్ సురేశ్ ,సతీష్,తదితరులు పాల్గొన్నారు

### కొనుగోలు చేసిన ధాన్యం తరలింపులో ఇబ్బందులు లేకుండా చూడాలి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ..



**-ధాన్యం కొనుగోలు, రవాణా అంశాల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్...**
**వేములవాడ , మే 08 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
కొనుగోలు కేంద్రాలలో కోనుగోలు చేసిన ధాన్యం తరలింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలనీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో ఇప్పటి వరకు 244 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 1 లక్షా 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. గంభీర్ రావు పేట్, రుద్రంగి, వీర్నపల్లి మండలాల్లో ధాన్యం కొనుగోలు ఇబ్బందులు వస్తున్నాయని, అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాత పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర రవాణా వాహనాలు, హమాలీల సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. రవాణా వాహనాలు సరఫరా చేయని పక్షంలో సంబంధిత కాంట్రాక్ట్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం కేటాయించిన ధాన్యం దిగుబడి చేసుకొని రైస్ మిల్లుల పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ప్రతి మండలంలో అధికారులు చొరవ తీసుకుని కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపు జరిగేలా చూడాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద అన్ లోడింగ్ త్వరగా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అవసరమైతే ఎస్మా చట్టం డిఫాల్ట్ రైస్ మిల్లుల, రవాణా కాంట్రాక్టర్ మీద ప్రయోగించాలని, ఎక్కడైనా ఇతర ప్రాంత హమాలీలు అనే సాకుతో పనికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండవద్దని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగులు సరఫరా చేయాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డీ.టి.ఓ. వి.లక్ష్మణ్, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారులు రజిత, వసంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యదర్శి వీరాపురం రామలక్ష్మి తండ్రి

## దశ దిశాకార్యక్రమంలో పాల్గొన్న వనమా రాఘవేంద్రరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 8 (మనవార్త ప్రతినిధి)**
సుజాత నగర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యదర్శి %ఴ% ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జ్ వీరాపురం రామలక్ష్మణరావు తండ్రి వెంకటేశ్వర్లు దశ దిశా కర్మకు హాజరై చిత్రపటానికి నివాళు లర్పించి కుటుంబాన్ని ఓదార్చిన బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్ర రావు వారి వెంట కొత్తగూడెం డివిజన్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య కొత్తగూడెం మార్కెట్ మాజీ డైరెక్టర్ బోడ హరి మాజీ ఉర్దూ గర్ చైర్మన్ %ంని% అన్వర్ పాషా బొడ్డు పరమేష్ ఉబ్బనపల్లి సురేష్ గోపి పాల్గొన్నారులి

## ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆంజనేయ స్వాములు



**గజ్వేల్ మే 08, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గ్రామ ప్రజలను చల్లగా చూడాలని సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామంలో చిన్న పెద్దలు తేడా లేకుండా హనుమాన్ స్వామి మాలలు ధరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలను పాడిపంటలు ఆయురారోగ్యాలతో ఉంచాలని శ్రీ ఆంజనేయస్వామి, రాముల వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆంజనేయస్వామి ప్రజల సుఖ సంతోషాలతో ఉండే విధంగా ప్రజలపై నీ చల్లని చూపు ఉండాలని ఆంజనేయస్వామిని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వాములు పాల్గొన్నారు

### ఎన్.ఎస్.యూ.ఐ ఇమ్రాన్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు...




**జమ్మికుంట, మే 8(మానవార్త)**
పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు ఇమ్రాన్ ఆధ్వర్యంలో బిజిగిరిశరీఫ్ దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం అల్పాహారం పంపిణీ, మొక్కలు నాటారు. ఇమ్రాన్ మాట్లాడుతూ ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో ఎన్.ఎస్. యూ.ఐ అధ్యక్షుడిగా మొదలైన తన రాజకీయ జీవితం ఆ తర్వాత ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్.ఎస్. యూ.ఐ ప్రధాన కార్యదర్శిగా, ఎన్.ఎస్. యూ.ఐ జిల్లా అధ్యక్షుడిగా, ఆ తర్వాత ఎన్.ఎస్. యూ.ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా మరియు జాతీయ ప్రధాన కార్యదర్శిగా,మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఆ తర్వాత కరీంనగర్ జిల్లా పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు.అదే విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు బీసీ ఫోరం అధ్యక్షుడిగా తరువాత తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సేవలు అందించారు. ఆ తర్వాత 2023 లో జరిగిన ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు.మరియు వారి సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ పొన్నం ప్రభాకర్ కి రాష్ట్ర రవాణాశాఖ మంత్రిగా మంత్రివర్గంలో అవకాశం ఇచ్చింది.ఎన్.ఎస్. యూ.ఐ నుండి మొదలైన పొన్నం ప్రభాకర్ గారి ప్రస్థానం విద్యార్థి దశ నుండి విద్యార్థుల కోసం అనునిత్యం కొట్లాడి ఆనాటి దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి గారిని ఒప్పించి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ చేసిన ఘనత పొన్నంది.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా ఉన్నప్పుడు రైతుల పక్షాన కొట్లాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత పొన్నం ప్రభాకర్ ది, గల్లీ నుండి మొదలై ఢిల్లీ వరకు ఎదిగి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు ఆంధ్ర దుండగులు తో తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా పెప్పర్ స్ప్రే తో దాడి జరిగిన కాని అదరకుండా,బెదరకుండా కొట్లాడిన ఘనత మన పొన్నం ప్రభాకర్ ది. ఇప్పుడు రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రిగా టి. జి.ఆర్.టి.సీ అభివృద్ధి కోసం మరియు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం విషయంలో పొన్నం ప్రభాకర్ పాత్ర క్రియాశీలమైనది.బీసీ కులగణన సాధించి బీసీ ల గుండెల్లో చిరస్థాయి గా స్థానం సంపాదించుకున్న ఘనత పొన్నం ప్రభాకర్ ది,నాటి నుండి నేటి వరకు పార్టీ కోసం కష్టపడుతు నమ్ముకున్న కార్యకర్తలను కాపాడుకుంటు వారికి అండగా ఉంటున్న పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు మరియు వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్నీ జరుపుకొవాలని మనసారా కోరుకుంటు ఉన్నత శిఖరాలకు చేసుకోవాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎన్.ఎస్. యూ.ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్, మాజీ ఎన్.ఎస్. యూ.ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి అజ్మత్,ఎన్.ఎస్. యూ.ఐ హుజూరాబాద్ నాయకులు మహమ్మద్ జియఉల్ అలీ, అలీశరీఫ్, చరణ్, దినేష్, యశ్వంత్, సురేష్, మహేష్, అనిల్, రాజేష్, నరేందర్, శ్రావణ్, అమీర్, మణిశ్,సిద్ధు,నరేష్, మధు మరియు 20 మంది యువకులు పాల్గొన్నారు.

### జూనియర్ కళాశాలలను పగడ్బందీగా నిర్వహించాలీ, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ..



**-లెక్చరర్లకు బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు,**
**-ఫేయిలైన విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ,**
**-జూనియర్ కళాశాలల అడ్మిషన్స్ పెంచాలి,**
**-ఇంటర్మీడియట్ శాఖ పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్,**
**వేములవాడ , మే 08 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్మీడియట్ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇంటర్ 2025 ఫలితాల విశ్లేషణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల అడ్మిషన్స్, కళాశాలలో మౌలిక వసతులు కల్పన, రవాణా ఏర్పాట్లు, విద్యార్థుల సంక్షేమం వంటి పలు అంశాల పై కలెక్టర్ చర్చించి అధికారులకు పోలీసు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే లెక్చరర్లు, ఇతర సిబ్బందికి బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉతీర్ణత శాతం పెంచాలని అన్నారు. గత 10సంవత్సరాలలో ప్రశ్నా పత్రాలలో వచ్చిన ముఖ్యమైన పాఠ్యాంశాలను అభ్యాసన చేయించి సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫైర్ సేఫ్టీ ఆడిట్ వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ పెరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి స్టాఫ్, లెక్చరర్ కు కళాశాలలో జరిగే అడ్మిషన్స్ పై లక్ష్యాలను కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. కళాశాల సాధించిన మెరుగైన ఫలితాలు, మన దగ్గర ఉన్న నాణ్యమైన లెక్చరర్స్ వసతులను వివరిస్తూ అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. కళాశాలల అనుమతులు, అఫిలేషన్ రెన్యూవల్ దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమీప రోడ్ల నుంచి ఆర్టీసీ బస్సులు నడిచేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీనివాస్ , జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రాజా మనోహర్ రావు, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి భారతి, విద్యా, ఫైర్ శాఖల అధికారులు, ప్రిన్సిపల్ లు తదితరులు పాల్గొన్నారు.

### సజావుగా టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ..



**-మే 13న ఉదయం 11 గంటల నుంచి 1.30 వరకు పరీక్ష నిర్వహణ...**
**-2136 మంది అభ్యర్థుల కోసం 7 పరీక్ష కేంద్రాలు సిద్ధం...**
**-టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్...**
**వేములవాడ , మే 08 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
జిల్లాలో మే 13న సజావుగా టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులలో ప్రవేశాల నిమిత్తం మే 13న ఉదయం 11 గంటల నుంచి 1.30 వరకు జరిగే టీజీ పాలిసెట్ ప్రవేశ పరీక్ష సజావుగా నిర్వహించేందుకు అవసరమైన సకల ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిరిసిల్ల జిల్లాలో మొత్తం 2136 మంది విద్యార్థులు టిజి పాలిసెట్ ప్రవేశ పరీక్ష రాస్తున్నారని, వీరి కోసం 7 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సిసి టివి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రశ్నా పత్రాల తరలింపు అవసరమైన బందోబస్తు కల్పించాలని అన్నారు.పరీక్షా సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద కరెంట్ కోతలు ఉండవద్దని అన్నారు. విద్యార్థులకు అవసరమైన రూట్ లలో బస్సులు నడిచేలా చూడాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారీ వెంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ చంద్రయ్య,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకరాచారి, జిల్లా వైద్యాధికారి డా.రజిత, సెస్, ఆర్.టి.సి, విద్యా, మున్సిపల్ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యదర్శి వీరాపురం రామలక్ష్మి తండ్రి దశ

## దిశాకార్యక్రమంలో పాల్గొన్న వనమా రాఘవేంద్రరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 8 (మనవార్త ప్రతినిధి)** సుజాత నగర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యదర్శి ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జ్ వీరాపురం రామలక్ష్మణరావు తండ్రి వెంకటేశ్వర్లు దశ దిశా కర్మకు హాజరై చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చిన బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్ర రావు వారి వెంట కొత్తగూడెం డివిజన్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య కొత్తగూడెం మార్కెట్ మాజీ డైరెక్టర్ బోడ హరి మాజీ ఉర్దూ గర్ చైర్మన్ అన్వర్ పాషా బొడ్డు పరమేష్ ఉబ్బనపల్లి సురేష్ గోపి పాల్గొన్నారు.

## సి ఐ టి యు సుజాతనగర్ మండల అధ్యక్షుడిగా గుగులోత్ జగన్ ఎన్నిక



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 8 (మన వార్త ప్రతినిధి )** సిఐటియు సుజాతనగర్ మండల నూతన రథసారధిగా గుగులోతు జగన్ ఈరోజు సిఐటియు మండల మహాసభ సుజాతనగర్ చింతలపూడి సత్యం ఆఫీసులో కసనబోయిన పద్మ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో సుజాతనగర్ మండల నూతన కార్యదర్శిగా మంగపేట గ్రామానికి చెందిన గుగులోతు జగన్ను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. జగన్ తో పాటు మరో 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. జగన్ చిన్న వయసు నుంచే వారి కుటుంబం మొత్తం కూడా వామపక్ష ఉద్యమాల కుటుంబం కాబట్టి విద్యార్థి, యువజన రంగాల్లో పనిచేస్తూ, కాసాని ఐలయ్య గుగులోతు ధర్మ బాటలో నడుస్తూ తన చిన్న వయసు నుంచి వామపక్ష భావజాలాన్ని పునికి పుచ్చుకొని ఇంజనీర్ విద్యను వదిలిపెట్టి ఉద్యమాల వైపు ఆకర్షితులై ఈరోజున సిఐటియు మండల కార్యదర్శిగా ఎన్నికైనాడు. ఈ సందర్భంగా జగన్ కు సీఐటీయూ జిల్లా కమిటీ తరఫున, మండల కమిటీ తరఫున పరిశీలకులుగా ఉన్నటువంటి సిఐటియు జిల్లా కోశాధికారి జిలకర పద్మ, సిఐటియు జిల్లా నాయకులు వీర్ల రమేష్ అభినందనలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైనటువంటి జగన్ మాట్లాడుతూ ఈనెల మే 20 తారీకు జరగబోయే సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా జగనన్నారు. కమిటీ సభ్యులుగా వజ్జా నాగమణి, మూడు కాంతారావు ,ఎస్ కే బాబా, సట్టు నరసింహారావు, నర్రా శివరామకృష్ణ ,చింతల శీను , వజ్జా లక్ష్మి ,కమల, మద్దెల ప్రసాద్, పగడాల లక్ష్మణ్ ,సిరిగిరి భాస్కర్, తోళ్ల జయమ్మ, కసనబోయిన పద్మ తదితరులను మహాసభ కమిటీ సభ్యులుగా ఎన్నుకుంది.

## తైక్వాండో కరాటే ఫ్రీ సమ్మర్ క్యాంప్



**జహీరాబాద్, మే 8 (మన వార్తా):** విద్యాశాఖ సెలవులను దృష్టిలో పెట్టుకుని కరాటే ఫ్రీ సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తైక్వాండో కరాటే శిక్షకులు మాస్టర్ శ్రీకాంత్ (బ్లాక్ బెల్ట్) ఓ ప్రకటనలో తెలిపారు. తైక్వాండో ప్రొఫెషనల్ కరాటే మాస్టర్ అంజి అమిత్ రాజ్ పర్యవేక్షణలో జహీరాబాద్ పట్టణం ఆదర్శనగర్ పబ్లిక్ పార్కుల్లో ప్రతి రోజూ ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. మనో ధైర్యానికి, ఆత్మ విశ్వాసానికి, క్రమ శిక్షణకు, శారీర దారుఢ్యానికి, ముఖ్యంగా మనిషి ఏకాగ్రతకు కరాటే శిక్షణ ఎంతో దోహద పడుతుందని అన్నారు. ఆసక్తి గల తల్లి తండ్రులు తమ పిల్లలను కరాటే శిక్షణలో చేర్చడానికి 99490 09959, 99893 63545, 97017 19959 ఫోన్ నంబరు లలో సంప్రదించాలని కోరారు.

## అనంతారంలో అలరించిన పౌరాణిక నాటకాలు



**ఇల్లంతకుంట మే 08 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన శ్రీ సరస్వతి భజన మండలి వారు ఘనంగా నిర్వహించారు. బుధవారం నుండి గురువారం వరకు వివిధ రకాల పౌరాణిక నాటకాల ప్రదర్శనలు ఆకట్టుకున్నారు. సమాజంలో అంతరించి పోతున్న కళలు నేటి తరం వారికి తెలియజేయడానికి నాటక ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ నాటకానికి గ్రామస్తులు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నాటకంలోని సన్నివేశాలు,నటీనటుల అద్భుతమైన నటన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. చాలా రోజుల తర్వాత ఇలాంటి నాటకం చూడటం చాలా ఆనందంగా ఉందని ప్రేక్షకులు అన్నారు. ఈ నాటకం తమ బాల్యపు జ్ఞాపకాలను గుర్తు చేసిందని,ఎంతో అద్భుతంగా అనిపించిందని కొందరు అన్నారు. నాటకం ముగిసిన తర్వాత కూడా,ప్రేక్షకులు దాని గురించి మాట్లాడుకుంటూ,ఆనందంతో మునిగిపోయారు. అంతేకాదు,ఈ నాటకాన్ని చూసిన పిల్లలు కూడా ఎంతో సంతోషించారు. తమ తల్లిదండ్రులను పురాతన కాలం నాటి విశేషాల గురించి అడుగుతూ,ఈ నాటకం తమకు ఎంతగానో నచ్చిందని చెప్పారు. పిల్లలు,పెద్దలు అందరూ కలిసి ఈ నాటకాన్ని చూసి ఆనందించడం విశేషం. ఈ నాటకాన్ని ఇంత అద్భుతంగా నిర్వహించిన నిర్వాహకులకు,సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రేక్షకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అనుమతి లేని శ్రీ చైతన్య పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని



**-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్..**

**ఇల్లంతకుంట మే 08 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యార్థుల నుంచి అడ్మిషన్లు తీసుకుంటున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ గురువారం రోజున ఒక ప్రకటనలో తెలియజేశారు. సిరిసిల్ల బ్రాంచ్ కి చెందిన శ్రీ చైతన్య కార్పొరేట్ యాజమాన్యం ఎలాంటి అనుమతి లేకుండా మండలంలోని పలు గ్రామాలలో అడ్మిషన్లు నిర్వహిస్తున్నరన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఆ పాఠశాలను రద్దుచేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి పర్మిషన్ రాకముందే శ్రీ చైతన్య పాఠశాల ముందస్తు అడ్మిషన్లు ప్రారంభం చేశారాని పిఆర్ఓ లను పెట్టుకొని ప్రచారం నిర్వహిస్తూ తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్లు తీసుకుంటున్నారని అధికారులు ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులతో రాష్ట్రంలో విద్యార్థుల బలి తీసుకుంటున్న సంస్థ శ్రీ చైతన్య అని హెగ్దేవా చేశారు. విద్యార్థుల ఆత్మహత్యలకు కారణం అవుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను రాష్ట్రవ్యాప్తంగా సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు కారణం ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల రావటమే అన్నారు. పాఠశాలలో చదువులు చెప్పానికి వెళ్లే వారికి 25 అడ్మిషన్లు తీసుకురావాలని టార్గెట్ పెట్టి ప్రలోభలకు గురి చేస్తున్న పరిస్థితి అన్నారు. ముందస్తు అడ్మిషన్ల కోసం తిరిగితే ఊరుకునేది లేదని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష దాడులకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**శంకరపట్నం:మే08(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** తెలంగాణ రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 57వ జన్మదినం పురస్కరించుకొని గురువారం శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆడెపు అజయ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి,జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి,అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండి షారుక్,మాజీ ఉప సర్పంచ్ వెంగళ శ్రీనివాస్,సీనియర్ నాయకులు కోరెం రాజిరెడ్డి,యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గండికోట రవి, నాయకులు ఇస్సామొద్దీన్,గొడిషాల ప్రవీణ్,బొంతల శ్రీనివాస్,దండు చిరు,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఎన్,ఎస్,యూ,ఐ నాయకులు



**శంకరపట్నం:మే08(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం ఎన్ఎస్ యూఐ మాజీ మండల అధ్యక్షుడు ఎండి అయాన్ ఆధ్వర్యంలో నాయకులు మొక్కలు నాటారు. జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఎండి ఇమ్రాన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్థానిక జిల్లా నేత,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, కరీంనగర్ ఎంపీగా రాష్ట్ర సాధనకు పార్లమెంటులో పెప్పర్ స్ప్రే దాడిని సైతం తట్టుకొని తన వంతు పోరాటం చేసిన కాంగ్రెస్ యోధుడని కొనియాడారు. కాలేజీ స్థాయి ఎన్ స్ యూ ఐ అధ్యక్షుని నుండి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎదిగిన పొన్నం వైయస్సార్ ప్రభుత్వంలో ఫీజు రీయంబర్స్ పథకానికి కృషి చేసిన గొప్ప నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కార్యదర్శి అజ్మత్,దినేష్,యశ్వంత్,సురేష్ అనిల్,రాజేష్,నరేందర్, శ్రావణ్,మధు,మనీష్,సిద్ధు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జర్నలిస్టులు ఐక్యత చాటాలి



**-ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ..**

**హసన్ పర్తి మే08(మనవార్త ప్రతినిధి):** మాదిగ జర్నలిస్ట్ లు ఐక్యత చాటాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం హసన్ పర్తి మండల కేంద్రంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం హసన్ పర్తి మండల అధ్యక్షులు సందెల రాజు మాదిగ అధ్యక్షతన మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. మంద కృష్ణమాదిగ 30 సంవత్సరాల పోరాటం ఫలితంగా ఎస్సీ ల వర్గీకరణ సాధించడం జరిగింది. సాధించిన వర్గీకరణ మాదిగ మాదిగ ఉప కులాలు త్వరలోనే ప్రభుత్వం ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ రాబోతుంది వారిని చైతన్య పరిచే బాధ్యత మీపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎంజేఎఫ్ మండల అధ్యక్షుడు సందెల రాజు మాట్లాడుతూ మాదిగ జర్నలిస్టుల హక్కుల సాధన కొరకు పోరాడుతామని, మాదిగ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు. మాదిగ జర్నలిస్టులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించి,వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు మాదిగ జర్నలిస్టులకు అందే విధంగా కృషి చేయాలని,జర్నలిస్టుల పై దాడులు చేసే దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ గౌరవ అధ్యక్షులు రాజారావు బిక్షపతి, సింగారపు బాబు, ప్రధాన కార్యదర్శి రామంచ మధుకర్, సహాయ కార్యదర్శి కోడేపాక శ్రీకాంత్, ఎంజేఎఫ్ నాయకులు ఎర్ర కుమార్, గరిగే శ్రీను దేవు,సందెల కిషోర్, బొక్క రాజు, జన్ను అభిషేక్, పోగుల రాజ్ కుమార్,రేణిగుంట్ల దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కు వినతిపత్రం సమర్పించిన యువకులు



**శంకరపట్నం:మే08(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నంలోని ప్రధాన రహదారిని విస్తరించాలని గురువారం ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ కు గ్రామ యువకులు వినతిపత్రాన్ని సమర్పించారు. గ్రామ ప్రధాన రహదారి బాగా ఇరుకుగా ఉన్నందున రవాణా వాహనాలు,పెద్ద వాహనాల ప్రయాణానికి ఇబ్బంది కలుగుతున్న దృష్ట్యా రహదారి విస్తరణ చేపట్టాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. స్పందించిన ఎంపీడీవో కలెక్టర్ కి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు చల్లా రాజ్ కుమార్,బిజెపి నాయకులు రాసమల్ల శ్రీనివాస్,యువకులు పరకాల లక్ష్మణ్,గడ్డం శ్రీకాంత్,తోట రాజు,నూనె సంపత్,చిన్నవేణి శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు




**–వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్...**

**వరంగల్ మే08(మనవార్త ప్రతినిధి):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైన ప్రజలు ఇబ్బందులకు గురిచేస్తూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే వారిపై కఠిన చర్యలు వుంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ మందుబాబులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలతో పాటు, మద్యం దుకాణాల ముందు మద్యం సేవిస్తూ అ ప్రాంతం నుండి వచ్చిపోయే ప్రజలతో పాటు చిన్న పిల్లలు మరింత ఇబ్బందులకు గురౌవున్నట్లుగా పోలీసులకు పలు ఫిర్యాదులు రావడంలో దీనిపై స్పందించిన వరంగల్ పోలీస్ కమిషనర్ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే మందుబాబులపై చర్యలు చేపట్టేందుకు సిద్దమయ్యారు. ఇందుకోసం వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పగలు,రాత్రి సమయాల్లో మద్యం దుకాణం పరిసరాలతో పాటు నిర్మానుష్య ప్రదేశాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు నిర్మాణంలో వున్న భవనాలు, మనుషులు నివాసం లేని పురాతన భవనాల్లో తనీఖీలు నిర్వహించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాలు జారీ చేయడంతో నిన్నటి రోజు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూన్న బుదవారం ఒక్కరోజే మొత్తం 221మంది మందుబాబులపై సిటి పోలీస్ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయడం జరిగింది. ఇందులో అత్యధికంగా జనగామ డివిజనల్ పరిధిలో 57 కేసులు నవోదు కాగా, హన్మకొండ డివిజన్ పరిధిలో 42 కేసులు, ఘన్‌పూర్40, కాజీపేట 24, వర్ధన్నపేట24, నర్సంపేట24, వరంగల్ 10చోప్పున కేసులు నమోదు చేయడం చేయడం జరిగిందని. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన మందుబాబులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని. అలాగే మద్యం దుకాణాల పరిసరాల్లో ఎవరు కూడా బహిరంగంగా మద్యం సేవించకుండా మద్యం దుకాణా యజమానులు తగురీతిలో చర్యలు తీసుకోవాలని లేకుంటే మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ఇకపై ఎవరైన బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే డయల్ 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# క్రికెట్ క్రీడాకారులకు టీషర్ట్స్ అందజేత




**కొడిమ్యాల .మే 8 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని హైస్కూల్ గ్రౌండ్ లో జరుగుతున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు తిరుమలాపూర్ క్రీడాకారులకు మాజీ ఎంపీటీసీ మరిపెల్లి శంకర్ టీ షర్ట్స్ లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలలో రాణించి గ్రామానికి పేరు తేవాలని , క్రీడల వలన మానసిక ప్రశాంతత కలుగుతుందని ,సెల్ ఫోన్ల వినియోగం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి, తిరుమలాపూర్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్తల సర్వసభ్య సమావేశం



**శంకరపట్నం:మే08(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలంలో అడ్ హాక్ కమిటీ పార్లమెంట్ సభ్యులు మోరే ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ నియోజకవర్గ పరిశీలకుడు రోడ్డ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. టీడీపీ 44 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన ఈ పార్టీ తెలుగు ప్రజల జీవితాల్లో సామాజిక,ఆర్థిక,మానసిక మార్పులను తీసుకొచ్చిందని అన్నారు. ప్రజల వద్దకు పాలనను తీసుకెళ్లిన ఏకైక పార్టీగా టీడీపీ నిలిచిందన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో అన్నీ మండలాలు,గ్రామాల కమిటీలు వేసుకొని పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చాటుతం అన్నారు. శంకరపట్నం మండల కమిటీతో పాటు మండలంలోని18 గ్రామాల కమిటీలను ఏకగ్రీవంగా అందరి ఆమోదంతో ఎన్నుకొని జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అనుమతికోసం పంపించడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి సీనియర్ నాయకులు బైరి తిరుపతి,షాబీర్,కదిరే కొమురయ్య,మహబూబ్ అలీ, వీరమల్లు,దాసారపు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పుట్టినరోజు సందర్భంగా శివాలయంలో అన్నదానం

**జమ్మికుంట, మే 08( మన వార్త ప్రతినిధి):** మంత్రి పోన్నం ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా నాయకులు దేశిని కోటి ఆధ్వర్యంలో శివాలయంలో అన్నదానం చేశారు. రవాణా శాఖ ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ 58వ పుట్టినరోజు సందర్భంగా నాయకులు దేశిని కోటి ఆధ్వర్యంలో పార్టి శ్రేణులు స్థానిక బొమ్మల గుడి శివాలయంలో పోన్నం ప్రభాకర్ పేరు పై ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేశారు. అనంతరం నిరుపేదలకు శివాలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం అన్నదానం చేశారు. దేశం కోటి మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్ ఎస్ యు ఐ నాయకుడు నుండి రాష్ట్ర మంత్రిగా అంచలంచెలుగా ఎదిగారని తెలిపారు. కరీంనగర్ ఎంపీగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్లో ప్రాణాలకు తెగించి కొట్లాడిన గొప్ప నాయకుడని నాడు ఆంధ్ర నాయకులు తనపై పెప్పర్స్ప్రే దాడి చేసినా కూడా మొక్కవోని ధైర్యంతో తెలంగాణ రాష్ట్ర కోసం తెలంగాణ ఎంపీల అందరిని ఒక తాటిపైకి తీసుకొచ్చి సోనియా గాంధీని మరియు ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ లను మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు పోన్నం ప్రభాకర్ అని చెప్పారు. అలాంటి గొప్ప నాయకుడు ప్రజల మనిషి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎప్పుడూ చల్లగా ఉండాలని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, సాయిని రవి, జమ్మికుంట మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారెపల్లి బిక్షపతి,ఎలగందుల స్వరూప శ్రీహరి,పిట్టల శ్వేత రమేష్, పొనగంటి సారంగం,దిడ్డి రామ్మోహన్,కుదాడి రాజన్న, గుల్లి పుల్లమ్మ మొగిలి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, కాంగ్రెస్ నాయకులు పూదరి శివ,మరి రాంరెడ్డి, పంజాల అజయ్, ముద్దమల్ల రవి, పోతుల శ్రీనివాస్, అశోక్, రాజ్ కుమార్, శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు పర్లపెల్లి నాగరాజు, ఎండి సజ్జు, పాతకాల రమేష్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మిస్ వరల్డ్ రాక ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి



**–అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

మిస్ వరల్డ్ రాక ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు, దేవాదాయ శాఖ సంచాలకులు, యాదగిరిగుట్ట కార్య నిర్వాహణాధికారి వెంకట్రావు. గురువారం రోజు కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 15వ తేదీన జిల్లాలో ప్రపంచ సుందరి మణులు పర్యటిస్తున్నందున సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర దేవాదాయ శాఖ సంచాలకులు యాదగిరిగుట్ట కార్యనిర్వహణాధికారి వెంకట్రావు , డిసిపి ఆకాంక్ష్ యాదవ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొని మాట్లాడారు. ఈ పోటీల్లో ప్రపంచ సుందరీమణులు పర్యాటక ప్రాంతాల సందర్శన , పర్యాటక ప్రాంతాల సందర్శన ను పురస్కరించుకొని ఘనంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. తెలంగాణలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగి ఆధ్యాత్మికతను సంతరించుకున్న యాదగిరిగుట్ట , ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామంగా యునెస్కో వారి గుర్తింపు పొందిన పోచంపల్లిలలో ఏర్పాట్లు పట్టిష్టంగా చేపట్టాలన్నారు. యాదగిరిగుట్టను ఆర్చీలతో , స్వాగత తోరణాలతో ఆయా మార్గాలను అందంగా తీర్చిదిద్దాలని విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. చేనేత వస్త్ర సాంప్రదాయానికి వేదికగా నిలిచిన పోచంపల్లి సాంస్కృతికి సాంప్రదాయాలకు పుట్టిల్లు అని , ఏమాత్రం మర్యాదలకు లోటు రాకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ముందుగా మిస్ వరల్డ్ పర్యటించే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని , ఆయా ప్రాంతాలను అందంగా తీర్చి దిద్దాలన్నారు. పోలీస్ శాఖ అధికారులు మాక్ డ్రిల్ చేపట్టాలని సూచించారు. నీటి ఇబ్బందులు తలెత్తరాదని మున్సిపల్ అధికారులకు జిల్లా పంచాయతీ అధికారులకు సూచించారు. రహ దారులను పరిశుభ్రంగా ఉంచాలని , మరమ్మతులు చేపట్టాలన్నారు. యాదగిరిగుట్టలో ఎగ్జిట్ , ఎంట్రన్స్ వాటిపై ప్రధాన దృష్టి పెట్టాలని , ఎక్కడా లోటుపాట్లు జరగ రాదన్నారు. సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాటరీ వాహనాలు కూడా అందుబాటులో ఉండాలన్నారు. సిబ్బందికి కేటాయించిన విధులు నిర్వహించే విధంగా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాలు పనిచేసే విధంగా పర్యవేక్షించాలన్నారు. రోప్ తో పోలీస్ శాఖ సిబ్బంది సిద్ధంగా ఉండాలని పర్యటన ప్రశాంతంగా సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. "మీడియా ప్రతినిధులకు" ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ పర్యటనలో గుర్తింపు పొందిన ప్రాంతాలలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని , ముందస్తుగా జెసిబి సిద్ధం చేసుకోవాలని , చెత్తాచెదారం తొలగించేందుకు యుద్ధ ప్రాతిపదికన తక్షణ చర్యలు తీసుకునేల సిబ్బంది అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. విద్యుత్ శాఖ , ఫైర్ స్టేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని , వైద్యశాఖ అధికారులు అందుబాటులో ఉండాలని యాదగిరిగుట్ట పోచంపల్లిలలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి సేవలందించాలన్నారు. మున్సిపల్ అధికారులు ఎల్లవేళలా అందు బాటులో ఉండాలని స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని తెలిపారు. పర్యటన యావత్తు విజయ వంతంగా నిర్వహించేలా అధికారులు అంకితభావంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి , జడ్పీ సీఈవో శోభారాణి , టూరిజం కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి , భువనగిరి , చౌటుప్పల ఆర్డీవోలు కృష్ణారెడ్డి , శేఖర్ రెడ్డి భువనగిరి , చౌటుప్పల్ , యాదగిరిగుట్ట ఏసీపీలు , జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల శాఖలో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**–నెడోక ప్రకటనలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఈనెల 10వ తేదీలోగా పరిశ్రమ శాఖ లో మేనేజర్ , అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు కోరారు. ఆర్ఎఎంపి (రైసింగ్ అండ్ ఆక్సిలిరేటింగ్ అఫ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మన్స్) ప్రపంచ బ్యాంక్ మద్దతుతో కూడిన ఒక కేంద్ర ప్రభుత్వ పథకం , ఇది ఎంఎస్ఎన్ఎస్ఈ (సూక్ష్మ , చిన్న ,మధ్యతరహా పరిశ్రమలు) రంగం పనితీరును మెరుగుపరిచేందుకు ,వేగవంతం చేసేందుకు ఉద్దేశించ బడిందని అందుకొరకే మేనేజర్ , సహాయ మేనేజర్ పోస్టుల ఆవశ్యకతను గుర్తించి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సదవకాశాన్ని అర్హులైన యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకం ద్వారా , ఎంఎస్ఎంఈ లు మార్కెట్ , ఫైనాన్స్ ,టెక్నాలజీ అప్ డేషన్కు సహాయపడుతుందన్నారు. ఈ స్కీం మన రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రతి జిల్లా పరిశ్రమల కేంద్రం లో సంస్థాభివృద్ధి కేంద్రం (ఈడీసీ)ను ఏర్పాటు చేసి అందులో మేనేజర్ , అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతీయ సూక్ష్మ , చిన్న , మధ్య తరహా పరిశ్రమల సంస్థ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 66 ( ప్రతి జిల్లా కు 2 (మేనేజర్,అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల చొప్పున ) పోస్టులను కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయడానికి తేదీ 11/04/2025 న ప్రకటన జారీచేయడం జరిగిందన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 10/05/2025 అని విద్యార్హతల కు సంబంధించిన వివరాల కొరకు **www.nimsme.gov.in** వెబ్ సైట్ ను సంప్రదించాలన్నారు.

# ఘనంగా పొన్నం జన్మదిన వేడుకలు




**గంభీరావుపేట మే 8 మన వార్త ప్రతినిధి.**

గంబీరావుపేట మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్, మరియు పట్టన అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్, ఆధ్వర్యంలో రవాణా శాఖమంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను గంబీరావుపేట గాంధీ చౌక్ ఆవరణలో టపాసులు కాల్చి స్వీట్లు పంచుకుని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాలను లెక్కచేయకుండా రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం సొంత పార్టీ పైనే నిరసనలు ధర్నాలు నిర్వహించి రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని మెప్పించి ఒప్పించిన ఘనత పొన్నం కి దక్కుతుందని కొనియాడారు,మరియు ఈ ప్రాంత బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా ఆపదలో ఉన్నవారికి అండదండగా నేనున్నా అంటూ వెనువెంటనే స్పందించే మంచి హృదయ స్వభావం గల మహానేత మన పొన్నం అని అన్నారు, గత నాలుగు రోజుల క్రితం మంగిలి పల్లి నర్సయ్య కూతురు అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని అందించిన వెంటనే మన పొన్నం ప్రభాకర్ ఎల్ఓసి నిధుల నుండి 3,50000:00 వేల రూపాయిలు మంజూరు చేసి వారికి చెక్కుల రూపంలో అందించిన మహనీయులు పొన్నం ప్రభాకర్ గారు అని సంతోషాన్ని వ్యక్తపరిచారు, అంతేకాకుండా సీఎం రిలీఫ్ ఫండ్ గాని ఇతర సహాయ సహకారాలు ఈ మండలం పట్ల వారికున్న ప్రేమానురాగాలు చాలా గొప్పవని అభివర్ణించారు ఈ ప్రాంతం కోసం ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే మనసున్న మహారాజుగారని ఈ సందర్భంగా హర్షం వ్యక్తపరిచారు,పొన్నం గారికి మంచి ఉన్నత పదవులు దక్కాలని రానున్న రోజుల్లో అంచలంచలుగా ఎదుగుతు మంచి ఆయురారోగ్యాలు వారికి ప్రసాదించాలని ఆ దేవుడిని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా శంకర్, ఏ ఎం సి డైరెక్టర్ ఏ ప్రభాకర్, మండల యూత్ అధ్యక్షులు గంగి స్వామి, దేశెట్టి రాజశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు కే లక్ష్మణ్, కె శ్రీనివాస్, యం భాస్కర్, మహేందర్, కె ప్రవీణ్, ఏ భాస్కర్, పి సురేష్, మాజీ సర్పంచ్, బాలయ్య, సీనియర్ నాయకులు నుశ్రాతుల్లా, యదుల్, జంగం రాజులు, ఆర్ లచ్చయ్య, బంగ్లా రాజు గౌడ్, బి ప్రసాద్, టి ప్రవీణ్, మల్లయ్య యాదవ్, ఎల్ నాంపల్లి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# టెక్స్ టైల్స్ కోర్సుకు దరఖాస్తులకు ఆహ్వానం

**-చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు వెల్లడి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

2025-26 సం.నకు గాను తెలంగాణ రాష్ట్రంలోని యువతకు హ్యాండ్లూంస్ , టెక్స్ టైల్స్ టెక్నాలజి డిప్లమా కోర్సు లో (3) సంవత్సరములపాటు శిక్షణ ఇవ్వటానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజి (కే ఎల్ బి ఐ ఐ హెచ్ టి ) వారు ఆసక్తిగల అభ్యర్థుల దరఖాస్తు చేసుకోవాలని చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు తెలిపారు. ఇన్స్టిట్యూట్ సూర వరం ప్రతాప రెడ్డి తెలుగు యునివర్సిటి , నాంపల్లి , హైదరాబాద్ లో ఉన్నదని , అడ్మిషన్ నోటిఫికేషన్ ఏప్రిల్-17 , 2025 న విడుదల చేయడం జరిగిందన్నారు. అదే విధంగా తేదీ 16-05-2025 న పోచంపల్లి గ్రామం లో కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజి (కే ఎల్ బి ఐ ఐ హెచ్ టి) అడ్మిషన్ల విషయమై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు హైదరాబాద్ నుండి చేనేత , జౌళి శాఖ అదనపు సంచాలకులు ముఖ్య అతిథిగా హాజరవు తున్నందున జిల్లాలోని చేనేత కార్మికులందరూ హాజరై అవగాహన సదస్సును జయప్రదం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆసక్తిగల విద్యార్థుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని , ఇతర వివరములకు కలెక్టర్ కార్యాలయంలోని సహాయ సంచాలకులు , చేనేత , జౌళి శాఖ , యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయమును సంప్రదించాలన్నారు.

## హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న 242 కాల్వల సర్వే చేసి నివేదిక సిద్ధం చేయాలి



**-సంబంధిత అధికారులను ఆదేశించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న 242 కాలువలకు సంబంధించినా సర్వే చేసి నివేదిక సిద్ధం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇరిగేషన్ డీఈలు , ఏఈలు , సర్వేయర్ లతో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 242 సంబంధించిన కాలువలు , చెరువుల వారిగా సంబంధిత అధికారులతో సమీక్షించి సర్వే చేసి ప్రైమరీ నోటిఫికేషన్ , ఫైనల్ నోటిఫికేషన్ నివేదిక సిద్ధం చేసి సంబంధిత పై స్థాయి అధికారులకు నివేదికను సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి , డిప్యూటీ ఇరిగేషన్ నరసింహ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ కు సంఘీభావంగా కాంగ్రెస్ నాయకుల ర్యాలీ



**మల్యాల. మే 08(మన వార్త ప్రతినిధి)**

పాకిస్తాన్ ఉగ్రవాదులను అంతమందించడానికి భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆపరేషన్ సింధూర్ కు సంఘీభావంగా మల్యాల మండల కాంగ్రెస్ నాయకులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ భారత సైనికులకు మేమంతా అండగా ఉన్నామని తెలియజేయడానికే ఈ ర్యాలీ నిర్వహించామని, భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలో ఎక్కడా ఈ తీవ్రవాదం అనేది ఉండకూడదన్నారు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లో భారతదేశం వెంటనే స్వాధీనం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. స్థానిక అంగడి బజార్ నుండి మార్కండేయ దేవాలయం వరకు కొనసాగిన ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు తీవ్రవాదానికి వ్యతిరేకంగా నిదానాలు చేశారు. ఈ ర్యాలీలో మండల అధ్యక్షులు దొంగ ఆనంద్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, రామాంజనేయులు, కంచర్ల లక్ష్మణాచారి,సంత ప్రకాష్ రెడ్డి, సంషుద్దీన్, సల్మాన్, కొండ బత్తిని అనిల్,నాగులపేట సంజీవ్ హరినాథ్, మిలటరీ శీన, చైతన్య మహేష్,దిలీప్, మారుతి,రాజు, కటకం వినయ్ వెంకటేష్, రామగిరి మురళి, బివి రమణ,బండి రవి, నరసింహారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండగ వేణుగోపాల స్వామి రుక్మిణి కల్యాణ మహోత్సవం



**గంభీరావుపేట మే 8 మన వార్త ప్రతినిధి.** గంభీరావుపేట మండల కేంద్రంలోని కొత్తపెల్లి గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు, స్వామివారి బ్రహ్మోత్సవాల భాగంగా గురువారం రోజు కన్నుల పండగ భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు అందజేశారు.

## పొన్నం ప్రభాకర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు




**మల్యాల. మే 08(మన వార్త ప్రతినిధి )**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా మల్యాల గౌడ సంఘం అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఒకరినొకరు స్వీట్లు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పాల్గొన్నార.

## మిస్ వరల్డ్ రాక సందర్భంగా యాదగిరిగుట్టలో ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఈనెల 15వ తేదీ మిస్ వరల్డ్ పర్యటన పురస్కరించుకొని జిల్లాలోని ప్రముఖ దేవస్థానం యాదగిరిగుట్టను డిసిపి ఆకాంక్ష్ యాదవ్ లతో కలిసి దేవాదాయ శాఖ సంచాలకులు యాదగిరిగుట్ట కార్యనిర్వాహణాధికారి వెంకట్రావు , జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం రోజు సందర్శించి చేపట్టబోయే ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టేందుకు అధికారులతో కలిసి సంబంధిత ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాలలో చేపట్టవలసిన ఏర్పాట్లను అధికారులకు సూచించారు. గుట్ట ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని , విద్యుత్ దీపాలతో అందంగా తీర్చిదిద్దాలని అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి పర్య వేక్షించాలి అన్నారు. చేపడుతున్న ఏర్పాట్లను ఎప్పటికప్పుడు ఫోటోల రూపంలో వీడియోలో రూపంలో వాట్సాప్ ద్వారా తనకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో కృష్ణారెడ్డి , ఏసీపీలు , జిల్లా అధికారులు , ఆలయ అధికారులు మున్సిపల్ కమిషనర్ , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలను వేగవంతం చేయండి



**:::తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి**

**-చేగుంట...**

**మే 08(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

చేగుంట మండలంలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో %ూావీ, ×ఖూ జజ్ఞూాజూ% ల సీఈఓ లకు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు, అకాల వర్షం నేపథ్యంలో ధాన్యం కొనుగోలు వేగంగా జరపాలని ఎప్పటికప్పుడు కొనుగోలు వివరాలు ట్యాబ్లో నమోదు చేసి రైతుల ఖాతాలు డబ్బులు త్వరగా జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో జయచంద్ర రెడ్డి ఆదేశించారు, ఈనెల 15వ తేదీ వరకు ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని పూర్తిగా తరలించి కొనుగోలు కేంద్రాలను మూసివేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, అకాల వర్షం వల్ల ధాన్యం తడిసినట్లయితే రైతులు దిగులు చెందవలసిన అవసరం లేదని తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు, లారీల కొరత ఉన్నందున రైతులు తమ ట్రాక్టర్ల ద్వారా తీసుకెళ్లేందుకు ముందుకు వస్తే డబ్బులు చెల్లిస్తామని తెలిపారు, ప్రాథమిక సహకార సంఘం సీఈఓ వాళ్ళ పని విధానం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు, కొనుగోలు కేంద్రాల్లో సీఈవోలు నిర్లక్ష్యం చేయకూడదని పద్ధతి మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు చిత్తశుద్ధితో పనిచేసినట్లైతే సత్ఫలితాలు వస్తాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీకాంత్, డిప్యూటీ తాసిల్దార్ స్వప్న, ఐకెపి ఎపిఎం లక్ష్మీనరసమ్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, పిఎసిఎస్ సీఈవోలు, తదితరులు పాల్గొన్నారు,

# స్వర్ణగిరి శ్రీనివాసునికి తిరుప్పావడ సేవ....



**-నయనానందకరంగా స్వర్ణగిరీశున్ని నిత్య కళ్యాణ మహోత్సవం....**

**-ఆలయ తీరు వీధుల్లో వెంకన్న స్వామికి తీరు వీధి ఉత్సవ సేవ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణాచార్యులు , ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు. గురువారం సందర్భంగా సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామి వారికి జరిపే అన్న కూటోత్సవాన్నే తిరుప్పావడ సేవ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ సేవ జరుగుతుంది. స్వర్ణగిరీశునికి సుమారు 450 కిలోల అన్న ప్రసాదం అనగా లడ్డు , వడ , తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో స్వామివారికి అర్చించి కర్పూర మంగళహారతులను సమర్పిస్తారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తులు తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయఅర్చకులు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామి వారిని అర్చించి కర్పూర మంగళహారతులను సమర్పించగా శ్రీవారిని భక్తులు నయనానంద కరంగా దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# గుర్తుతెలియని మహిళా మృతదేహం లభ్యం



**-చేగుంట...**

**మే 08(మన వార్త ప్రతినిధి నరేందర్)**

చేగుంట మండలం చిన్న శివునూర్ గ్రామ శివారులోని 44వ జాతీయ రహదారి పక్కన గుర్తు తెలియని మహిళ మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులకు రహదారి పక్కన మహిళ శవాన్ని కాల్చి వేయడంతో గుర్తుపట్టలేని స్థితిలో ఉండడంతో మృతదేహాన్ని స్థానిక ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి పరిశీలించారు, గుర్తు తెలియని మహిళ శవం ఉన్నట్లు రామయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజా గౌడ్ కు సమాచారం అందించడంతో విషయం తెలుసుకున్న సీఐ సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు, అనంతరం రామాయంపేట సిఐ వెంకటరాజ గౌడ్ మాట్లాడుతూ గుర్తుతెలియని మహిళ మృతదేహం ఉన్నట్లు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి విచారణ చేపట్టడం జరిగిందని, మహిళ సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు ఉంటుందని కాళ్లకు కడియాలు ఉన్నాయని ఎవరైనా తప్పిపోయినట్లు, మృతదేహాన్ని గుర్తించిన, స్థానిక పోలీసులను సంప్రదించాలని ఆయన తెలిపారు,

## మందుపాతర పేలి ముగ్గురు పోలీసుల మృతి



**వాజేడు మే 8 మనవార్త**

గత 15 రోజులుగా ములుగు జిల్లా లోని వాజేడు, వెంకటాపురం, చర్ల మండలలను అనుకుని ఉన్న కర్రేగుట్ట పై మావోయిస్టులు ఉన్నారనే సమాసారం మేరకు కేంద్రం బలగలు,పోలీసులతో కుంబింగ్ చేస్తుండడంతో గురువారం రోజున వాజేడు మండలం పెనుగొలు గ్రామం అటవీ ప్రాంతంలో మవోయిస్టులు పోలీసులను హతమార్చుడమే లక్షంగా చేయనుకోని పోలీసులు రాకను గమనించి మందుపాతర పేల్చి, అనంతరం పోలీసులపై కాల్పులు తెగపడ్డారు. మందుపాతర పేలుడు దాటికి ముగ్గురు పోలీసులు మృతి చెందరు.పలువురు పోలీసులకు గాయాలు అయ్యాయి.మృతి చెందిన ముగ్గురు శ్రీధర్, సందీప్, పవన్ కళ్యాణ్ అనే జవాన్లుగా గుర్తించారు.వారి మృతదేహాలను ఎంజిఎం మార్చురికి తరలించి మృతదేహాలను పోస్ట్ మార్టం నిర్వహించారు. తీవ్ర గాయలైలా ఆర్ఎస్ఐ రణధీర్ ను మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఏఐజి ఆసుపత్రి తరలించారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించండి




**-చిన్న శంకరం పేట తహసీల్దార్ మన్నన్...**

**చిన్న శంకరం పేట మే 08(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండలంలోని గవ్వలపల్లి, శంకరాజ్ కొండాపూర్, గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ మన్నన్ తనిఖీ చేశారు, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని తూకం వేస్తున్న కాంటలను ఆయన పరిశీలించారు, అకాల వర్షం వల్ల ధాన్యం తడిసిన రైతులు దిగులు చెందొద్దని తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన రైతులకు సూచించారు, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, ధాన్యానికి సంబంధించిన వివరాలను ట్యాబ్ లో నమోదు చేసి రైతులకు త్వరగా డబ్బులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన దాన్యం కొనుగోలు నిర్వాహకులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ మన్నన్ తో పాటు జంగారై సొసైటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, రైతులు, నిర్వాహకులు, పాల్గొన్నారు.


## మంత్రి పొన్నం కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ్



**హుజురాబాద్, మే 08( మన వార్త ప్రతినిధి):**

రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 58వ జన్మదిన వేడుకలు హుజురాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండలాల్లో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నంను హైదరాబాద్ లో కలిసి బర్త్డే విషెస్ తెలిపారు ప్రణవ్.తెలంగాణ రాష్ట్ర సాధన విషయంలో ముందుండి కొట్లాడిన వ్యక్తి,నిజమైన ఉద్యమకారుడు పొన్నం ప్రభాకర్ అని,వారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లులో తనదైన ముద్ర వేస్తూ బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో విశేష కృషి చేశారని,భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు.

## జమ్మికుంట ఆదిత్య ఆసుపత్రి లో అరుదైన శాస్త్ర చికిత్స



**- 3.6 కిలోల కణితి తొలగింపు...**

**జమ్మికుంట, మే 08( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట ఆదిత్య ఆసుపత్రి వైద్యులు అరుదైన శాస్త్ర చికిత్స చేసి వృద్ధురాలి ప్రాణాలు కాపాడారు. వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన ఒక వృద్ధురాలు కడుపునొప్పితో పట్టణంలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి నందు సంప్రదించగా డాక్టర్ కార్తీక్ రెడ్డి వైద్య పరీక్షలు స్కానింగ్ చేశారు. అసాధారణంగా 28 సెంటీమీటర్ల అతిపెద్ద కణితి కడుపులో ఉన్నట్లుగా గుర్తించారు. సదరు వృద్ధురాలికి శస్త్ర చికిత్స చేసి ఆ కణితి ని విజయవంతంగా తొలగించారు. కణితి యొక్క బరువు 3.6 కిలోలుగా గుర్తించారు.యాజమాన్యం అతి తక్కువ ఖర్చుతో చికిత్స విజయవంతంగా నిర్వహించినందుకు వృద్ధురాలి కుటుంబీకులు సంతోషం వ్యక్తపరుస్తూ అరుదైన శాస్త్ర చికిత్స చేసిన డాక్టర్ కార్తీక్ రెడ్డి ని మరియు ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి యాజమాన్యం,సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు




**-పీసీసీ సభ్యులు పత్తి కృష్ణా రెడ్డి...**


**-దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు ..**

**జమ్మికుంట/ ఇళ్ళందకుంట, మే 08( మన వార్త ప్రతినిధి):**

మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా పీసీసీ సభ్యులు పత్తి కృష్ణా రెడ్డి,ఇళ్ళందకుంట దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు,నాయకులు మంత్రికి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి గజమాలతో సత్కరించారు.అనంతరం సీతారామచంద్రస్వామి దేవస్థానం లడ్డు ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా,తెలంగాణ కోసం పార్లమెంట్ లో కొట్లాడిన వీరుడిగా,అసెంబ్లీలో కులగణన బిల్లు పెట్టి బిసిల గొంతుకగా,ప్రజల మనసు గెలుచుకున్న బహుజన ముద్దు బిడ్డ అని కొనియాడారు.రాష్ట్ర సంక్షేమాభివృద్ధి లో ముఖ్యమంత్రికి అండగా ఉండే అభిమాన నాయకులు పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేష్, కిరణ్, కిషన్ రెడ్డి, శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, నారాయణరెడ్డి, చిరంజీవి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దీక్షిత్ సురేష్ హుజరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వామి రెడ్డి మాజీ మండలాధ్యక్షుడు మహేందర్ హుజరాబాద్ టౌన్ అధ్యక్షులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## 'శుభం' సినిమా మూవీ రివ్యూలో చూద్దాం






సమంత ప్రస్తుతం సినిమాలతో పాటు వెబ్ సిరీస్ లు చేస్తుంది. అంతేకాదు పలు ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్స్ లో నటిస్తూ బిజీగా ఉంది. ఇంత బీజీ షెడ్యూల్లో కూడా నిర్మాతాగా 'శుభం' సినిమా నిర్మించడమే కాదు. అందులో ఓ కీలక పాత్రలో నటించింది. మరి ఈ సినిమాను ఈ బుధవారం మీడియా కోసం స్పెషల్ ప్రీమియర్స్ ప్రదర్శించారు. మరి ఈ చిత్రం ప్రేక్షకులను మెప్పించిందా లేదా మన మూవీ రివ్యూలో చూద్దాం.. కథ విషయానికొస్తే..'శుభం' సినిమా కథ విషయానికొస్తే.. భీమిలి ఊరులో ముగ్గురు స్నేహితులుంటారు. అయితే రోజు రాత్రి 9 గంటలు అయితే చాలు ఈ స్నేహితుల భార్యలు రాత్రి 9 గంటలకు వచ్చే 'జన్మజన్మల బంధం' అనే టీవీ సీరియల్ కు అతుక్కుపోతారు. ఆ సమయంలో వారిని కదిలించినా.. ఇంకా ఏదైనా చేస్తే దెయ్యం వచ్చిన వారిలా ప్రవర్తిస్తుంటారు. అయితే .. ఆ ఊరిలో ఈ ముగ్గురి భార్యలతో పాటు ఆ ఊరిలోని దాదాపు మెజారిటీ లేడీస్ రాత్రి 9 గంటలకు ఇలానే ప్రవర్తిస్తుంటారు. మరి వారి భార్యలను బాగు చేసుకోవడంతో పాటు ఊర్లో ఆడవాళ్లను మాములు మనుషులుగా చేయడానికి ఈ ముగ్గురు స్నేహితులు ఏం చేసారు. చివరకు వీరితో పాటు ఊరి ప్రజలకు శుభం జరిగిందా లేదా అనేదే సినిమా స్టోరీ.కథనం, టెక్నికల్ విషయానికొస్తే.. గత కొన్నేళ్లుగా మన దర్శకులు 80, 90ల నాటి బ్యాక్ డ్రాప్ కథలతో సినిమాలను తెరకెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలో దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల కూడా 'శుభం' కథను 2004 బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కించాడు. అప్పట్లో కేబుల్ టీవీ ప్రతి ఇంటిలో ఎలా భాగం అయిందో.. దానికి పోటీగా డీటీహెచ్ ఎంట్రీ వంటి రాకతో కేబుల్ టీవీ ప్రాపకం ఎలా మసకబారిందో అనే అంశాలను అంతర్లీనంగా చూపించాడు. ముఖ్యంగా ఇయర్ చూపించకపోయినా.. అందులో శంకర్ దాదా జిందాబాద్, గుడుంబా శంకర్,నువ్వు లేక నేను లేను, ఇక శుభం కథ విషయంలో కూడా ఆకాశంలో సగ భాగమైన మహిళలు, ముఖ్యంగా భర్తతో పాటు భార్యకు సమ ప్రాధాన్యం ఇవ్వాలనే అంశాన్ని చూపించాడు. దానికి ఓ టీవీ సీరియల్ ను ఎంచుకున్నాడు. అందులో విడిపోయిన భార్య భర్తలు తిరిగి ఎలా కలుసుకున్నారు. అలా ఊరిలో 9 గంటలకు అందరు టీవీ సీరియల్ వచ్చే సమయానికి ఏదో దెయ్యం పట్టినవాళ్లలా దానికి అతుక్కోవడం. ఆ సమయంలో వాళ్లను డిస్టర్బ్ చేస్తే నానా రభస సృష్టించడం వంటి సీన్స్ తో కామెడీ పుట్టించే ప్రయత్నం చేసాడు. ఇక ఇంటి ఇల్లాలు అంటే వంటింటి కుందేలు అనే తరహాలో కాకుండా వారికి తగినంత గౌరవంతో పాటు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడలనే సందేశం కూడా ఈ సినిమాలో చూపించాడు. అంతేకాదు మెజారిటీ మహిళలు చాలా మంది ఏ విషయంలోనైనా శుభప్రదమైన ముగింపు ఉండాలని కోరుకుంటారు. అదే అంశాన్ని దర్శకుడు ఈ సినిమాలో మెయిన్ అనే అంశాన్ని ఇక్కడ మేము ప్రస్తావించడం లేదు. అది ప్రస్తావిస్తే థియేటర్ లో సినిమ చూసే ప్రేక్షకుడికి అలా థ్రిల్ పోతుంది. అది తెరపై చూస్తూనే మజా వస్తుంది. మొత్తంగా సమంత నిర్మాతగా తొలి ప్రయత్నంలోనే మంచి మహిళా మెసేజ్ ఇచ్చే చిత్రాన్ని నిర్మించడం విశేషం. నిర్మాణ విలువలు బాగున్నాయి. దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల డైరెక్షన్ బాగుంది. ఆర్ఆర్ అదిరిపోయింది. మేకప్ మేన్ తో కాస్ట్యూమ్ వర్క్ డిజైన్ బాగుంది. సినిమాటోగ్రఫీ అప్పటి కాలాన్ని ప్రతిబింబించింది.